
విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 20 నవంబర్ 2024 పేజీలు : 6 వేల : 5.00


# తెలంగాణలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వర్లను చేస్తాం: సీఎం రేవంత్




**మన వార్త** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఆడబిడ్డను కోటీశ్వరురాలిని చేస్తామని.. మా ప్రభుత్వంలో ఆడబిడ్డలే కీలకంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకుర్తి గడ్డ మీద కూడా కాంగ్రెస్ జెండా ఎగరేసింది ఆడబిడ్డనేని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఉద్దేశించి సీఎం కామెంట్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించారని అన్నారు. రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూదని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 నుండి 2018 వరకు కేసీఆర్ కేబినెట్ లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని.. మా కేబినెట్?లో ఇద్దరు వరంగల్ మహిళలకు అవకాశం ఇచ్చామన్నారు. మాది మహిళల రాజ్యమని గర్వంగా చెబుతున్నానని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం (నవంబర్ 19) వరంగల్?లోని ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రాన్ని ఎందుకు పూర్తి చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన కాళోజీ కళాక్షేత్రాన్ని అధికారంలోకి రాగానే మేం పట్టుబట్టి పూర్తి చేశామని తెలిపారు. కాళోజీని, ఆయన పోరాటాన్ని మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని.. డెవలప్మెంట్?కు అడ్డుతగిలితే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్ర చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

# 2025లో మహాకుంభమేళా ఎప్పుడు?

## పుణ్య స్నానం తేదీలు గురించి తెలుసుకోండి..




**మన వార్త** కుంభమేళా అనేది హిందూ మతంలో ఒక ముఖ్యమైన పండుగ. దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మహా కుంభమేళా సందర్భంగా పవిత్ర నదిలో స్నానం చేస్తే పాపాలన్నీ హరిస్తాయని నమ్మకం. కుంభమేళా సమయంలో కోట్లాది మంది భక్తులు తరలివచ్చి నదిలో స్నానాలు ఆచరిస్తారు. 12 ఏళ్ల తర్వాత మహా కుంభమేళా నిర్వహించనున్నారు. భారతదేశంలోని 4 పవిత్ర నదులు, 4 పుణ్యక్షేత్రాల్లో మాత్రమే కుంభమేళా నిర్వహిస్తారు. ఈ మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలలో మాత్రమే నిర్వహించనున్నారు. ఋషుల కాలం నుంచి కుంభమేళాను నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహించనున్నారు. బృహస్పతి వృషభరాశిలో ఉన్నప్పుడు, సూర్యుడు మకరరాశిలో ఉన్నప్పుడు, ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా నిర్వహిస్తారు. అటువంటి పరిస్థితిలో మహాకుంభమేళా వేడుకలు 2025 ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలుసుకుందాం.. 2025లో మహాకుంభ మేళా ఎప్పుడు నిర్వహిస్తారంటే... 2025 సంవత్సరంలో మహా కుంభమేళా 13 జనవరి 2025న పుష్య మాసంలోని పౌర్ణమి తిథిలో ప్రారంభమవుతుంది. ఈ కుంభమేళా 26 ఫిబ్రవరి 2025న మహాశివరాత్రి రోజున ముగుస్తుంది. 12 ఏళ్ల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా నిర్వహించనున్నారు. అంతకుముందు 2013లో ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా నిర్వహించారు.

# హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తున్నాం: కొండా సురేఖ




**మన వార్త** వరంగల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి కొండా సురేఖ. వేల కోట్ల రూపాయలను గ్యారెంటీల కోసం ఖర్చు చేశామని, మేము చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. వరంగల్ అభివృద్ధిపై గత ప్రభుత్వాలు మాటలు మాత్రమే చెప్పేవని, తాము ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి చేశామని అన్నారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు మంత్రి కొండా సురేఖ. మైకుల ముందు ఊదరగొట్టిన గత పాలనకు, సిఎం రేవంత్ పాలనకు తేడా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా ఇందిరా మహిళా శక్తి సభ నిర్వహిస్తామని అన్నారు. మంత్రి సురేఖతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాంజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభ కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని.. ఇచ్చిన హామీలను నెరవేర్చి వరంగల్ లో సభ నిర్వహిస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారికి వరంగల్ జిల్లా రుణపడి ఉంటుందని, వరంగల్ కు అడిగినన్ని నిధులు సిఎం కేటాయించారని అన్నారు.

# ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో పీఎం మోదీ భేటీ




**మన వార్త** బ్రెజిల్ లో జరుగుతున్న జీ 20 సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ద్వైపాక్షిక సమవేశమయ్యారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, టెక్నాలజీ రంగాల్లో సంబంధాలను బలోపేత చేయడంపై ఇరుదేశాల నేతలు ఈ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్ ఫాం%శ% లో ఓ పోస్ట్ చేశారు. "రియోడిజెనీరో జీ 20 సదస్సు సందర్భంగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిని కలిసినందుకు సంతోషి స్తున్నారు రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సంబంధాలను పెంచుకోవడంపై మా చర్చలు జరిగాయి. సంస్కృతి, విద్యా, ఇతర రంగాల్లో సహకారం పెంపొందించే మార్గాలను కూడా చర్చించామని" పోస్టులో ప్రధాని మోదీ రాశారు. అనంతరం నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్ తో మోదీ ద్వైపాక్షిక సమావేశమయ్యారు. అంతకుముందు ఇండోనేషియా, పోర్చుగల్ దేశాల నేతలతో కూడా మోదీ సమావేశమయ్యారు. వాణిజ్యం, రక్షణ వంటి రంగాల్లో ఇరుదేశాలతో సంబంధాలను బలోపేతం దిశగా చర్చలు సాగించారు.


# వరంగల్ ఎస్ బి ఐ బ్యాంకులో భారీ దోపిడీ

## 10 కోట్ల విలువైన బంగారం ఎత్తుకెళ్లారు




**మన వార్త** ఇటీవల ఏటీఎంలు టార్గెట్ గా చేసుకున్న దొంగలు ఇపుడు ఏకంగా బ్యాంకులకే కన్నం పెడుతున్నారు. పక్కా ప్లాన్ తో బ్యాంకుల్లో రాబరీ చేస్తున్నారు. లేటెస్ట్ గా వరంగల్ లోని ఎస్బీఐ బ్యాంకులో దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ లో దొంగలు లాకర్లో భద్రపరిచిన బంగారం ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ తో కిటికీని కట్ చేసి బ్యాంకు లోపలికి ప్రవేశించిన దొంగలు.. సుమారు 10 కోట్ల విలువైన బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. నిందితులను గుర్తించేందుకు.. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు.

# పెరుగుతున్న చలి తీవ్రత



**మన వార్త** రాష్ట్రంలో చలి తీవ్రత క్రమేపీ పెరుగుతోంది. కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలి ప్రభావం ఎక్కువవుతోంది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గిన్నెధరిలో 12.0డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లాకు చెందిన సిర్పూర్(యు)లో 12.3, వాంకిడిలో 12.9డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12- 13డిగ్రీల లోపే నమోదు కావడం గమనార్హం. రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల జిల్లాలో సైతం ఉష్ణోగ్రతలు 13-15డిగ్రీల స్థాయికి పడిపోయాయి. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనూ ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి, రంగారెడ్డి జిల్లా చందన్వెల్లిల్లో వరుసగా రెండోరోజు 12.2డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యాయి. హైదరాబాద్ శివారులోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో 12.6డిగ్రీలు నమోదు కావడం విశేషం.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# మేయర్ భర్త శేఖర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిగాల



**మన వార్త** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన దాడిలో గాయపడిన నిజామాబాద్ నగర మేయర్ భర్త శేఖర్ ను మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ మంగళవారం ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు, ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. పరామర్శించిన అనంతరం మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ.. మేయర్ భర్త దండు శేఖర్పై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజామాబాద్ ప్రథమ పౌరురాలైన మేయర్ భర్తపై దాడిజరిగిందంటే జిల్లా కేంద్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. తమ ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు శాంతి భద్రతల రక్షణకు ఎంతో కృషి చేశామన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితుల అలా లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఉరుకోబోమని స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడానికి అనేక అంశాలు ఉన్నాయని, అంతేకాని భౌతిక దాడులు సరికాదన్నారు. దాడి వెనుక ఎవరి హస్తం ఉన్నా వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మేయర్ కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కంటతడి పెట్టిన నగర మేయర్..నిజామాబాద్ నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మేయర్ నీతూకిరణ్ భర్త దండు శేఖర్ ను మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మంగళవారం పరామర్శించారు. ఆస్పత్రికి చేరుకున్న బిగాలను చూసి మేయర్ నీతూకిరణ్ కంటతడిపెట్టగా ఆమెను ఓదార్చారు.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం..




**-జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్..**
**-డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు...**
**వేములవాడ, నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు.ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, 13 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల రైతుల భూముల వద్దకు వస్తే ఆత్మహత్యలు చేసుకుంటాం



**నవంబర్ 19 మన వార్తా ప్రతినిధి**
**-అధికారులను నిలదీసినతాడూరు రైతన్నలు**
కల్వకుర్తి నంద్యాల167 జాతీయ రహదారి తాడూర్ బైపాస్ రద్దు చేయండి. నిరుపేద దళిత రైతన్నభూములుకాపాడండి.తాడూరు లో ఉన్న రోడ్డును విస్తీర్ణం చేసుకొని వెళ్లే అవకాశం ఉన్న నిరుపేద దళిత కుటుంబాలు ఏమి చేయలేరు అని దళిల రైతన్నలకు అన్యాయం కొందరు నాయకులు అధికారులు అమ్ముడుపోయి బైపాస్ రూపము మార్చివేశారని తప్పుడు సర్వేలుచేపడుతున్నారని ఈ సర్వేలకు వచ్చిన ప్రతి అధికారిని నిలదీయడం జరుగుతుందని అన్యాయంగా అక్రమంగా దళిత భూములను కాజేయడనికి చూస్తున్న వాళ్లను నిలదీసిన తాడూరు రైతన్నలు గత ప్రభుత్వం నుంచి కూడా నిరుపేద దళితుల భూములు కాపాడాలని పోరాటం చేస్తున్నామని దళిత రైతన్నలపై దయ చూపాలని లేనియెడల ఆత్మహత్యలకు పూనుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేయాలని నిరుపేద దళిత కుటుంబాలు ఎకరా లోపు ఉన్న భూములు ఉన్న రైతులు ఈ బైపాస్ రోడ్ లో భూములుకోల్పోతున్నారని తక్షణమే ఇది రద్దు చేయాలని లేనియెడల చాలా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడతాయి ఈ బైపాస్ రోడ్డు వెంబడి మార్కెట్ విలువ ఒక కోటి పైన వుందని ఈ బైపాస్ రూపకంగా తీసుకుంటే ఈ రైతులు ఆగమైపోతారు కాబట్టి ప్రభుత్వము రైతులకు భూమి ఉండే విధంగా అవసరమైతేనే తీసుకోవాలి తప్ప అనవసరమైన ఈ బైపాస్ ఎంచుకొని మమ్మల్ని ప్రతిరోజు సర్వేల పేర్లతో చిత్రహింసలు పెట్టొద్దని.ఈ బలవంతపు భూ సేకరణ ఆపాలని ప్రజా పాలనలో నిరుపేద దళిత కుటుంబాలనుఆదుకోవాలనీతాడూరు గ్రామ దళిత రైతులు మీడియాను కోరారు.

## గ్రామ గ్రామాన మాలల ఆత్మగౌరవం కోసం ముందడుగు



**-సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు**
**హుజూర్ నగర్ నవంబర్ 19 (మన వార్త)**
హుజూర్ నగర్ నియోజకవర్గము గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం లో, మాలల నూతన కమిటీ కొరకు గ్రామ గ్రామంలో ఉన్న మాలలను కలిసి చైతన్యపరిచిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు వారిని కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు మౌనం విడి తమ ఆత్మగౌరవం కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని దానికి తగినట్టుగా గ్రామ గ్రామాన చైతన్య పరుస్తూ ఐక్యత చేస్తూ తమ ఆత్మగౌరవం కోసం పోరాడాలని మంచితనమని ఎవడో రాజకీయ అవసరానికి కొంతమందిని బలి చేస్తూ అంటే చూస్తూ ఊరుకుంటానికి ఎస్సీ ఏమి బలి పశువులము కాదు.మాల అంటే చైతన్యానికి మంచితనానికి మారు పేరు తప్ప చేతకాక చేతులు ముడుస్తున్న జాతి కాదు అని అన్నారు.నిండుకుండల ఉన్న ఎస్సీలను ముక్కలు చేసి నాయకులు వారి స్వార్థాల కొరకు వారి పబ్బాలు గడుపుకోవటం కోసం అమాయకుల్ని బలి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గొట్టేముక్కుల రాములు, మాడుగు దశరథ్ , గొట్టేముక్కుల అశోక్. రాజు, కోల్లపూడి ప్రవీణ్, కామల్ల రాజా, ఇట్టి మల్ల వినోదు, గొబ్బి రాము,బొల్లెద్దు అరుణ్,వెలిదండ మాల పెద్దమాల అంతోని,కోటేశ్వరరావు,రాంబాబు, చౌరీ,పెంటయ్య, కిరణ్,రాములు,శీను,రవి,నరసయ్య,జానయ్య,వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, జయరాజు,తదితరులు పాల్గొన్నారు .

## సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కు ఘన సన్మానం



**హుజూర్ నగర్ నవంబర్ 19 (మనవార్త)**
సూర్యాపేట జిల్లా లోని హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గల గ్రంథాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి విచ్చేసిన సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుకు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా హుజూర్ నగర్ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.హుజూర్ నగర్ లో ఉన్న శాఖ గ్రంథాలయానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంచి పేరు చరిత్ర కలిగి ఉందని తెలిపి నారు. నిర్మాణంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో పలు సమస్యలను మరియు నిధుల కొరతను చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లి గౌరవ మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా అధిక నిధులు మంజూరు చేయించి గ్రంథాలయ నిర్మాణ పనులు త్వరి గతిన పూర్తి చేయించి పాఠకులకు నిరుద్యోగులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోలపూడి యోహాన్ ఎడవల్లి వీరబాబు చిన్నం శ్రీనివాస్ రజాక్ బాబా రామ్మూర్తి రాము బొడ్డు గోవిందరావు శ్రీను సైదులు శ్రీనివాసరెడ్డి రవీందర్ కోటమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు ,దురలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి....




**-ఎక్సైజ్ ఎస్సై వినోద్ కుమార్..**
**సైదాపూర్ : నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్ అన్నారు. సైదాపూర్ మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం కాన్షియస్ నెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం ద్వారా అనారోగ్యానికి గురవుతామని అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడి డ్రగ్స్ కోసం పైసలు లేకుంటే దొంగతనాలు దోపిడీలకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థి దశ నుండి దురాలవాట్లకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలను అడియాశలు చేయకూడదని అన్నారు. డ్రగ్స్ మాఫియా తొమ్మిదవ పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ ను అలవాటు చేస్తారని అన్నారు. ఒకప్పుడు పట్టణాలలో ఉండే డ్రగ్స్ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు రావడం చాలా బాధాకరమని అన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. సమాన వయస్సు వారితో మాత్రమే స్నేహం చేయాలని పెద్దవారితో స్నేహం చేస్తే దురలవాట్లకు అలవాటుపడే అవకాశం ఉందని అన్నారు. డ్రగ్స్ వాడితే భవిష్యత్తులో మానసిక రుగ్మతలకు లోనయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ బైరి సుధాకర్, హన్మ%శీ%డ్ల భాస్కర్ రవీందర్ రెడ్డి హరియా చిరంజీవి సుజాత నిర్మల కానిస్టేబుళ్లు రాజశేఖర్ సంతోష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలం గొడిశాల గ్రామంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ




**సైదాపూర్: నవంబర్ 19( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలంలోని గొడిశాల జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టంపై అవగాహన ఉండాలని, ఏది మంచో ఏది చెడు గుర్తించే అవగాహన ఉండాలని చదువును నిర్లక్ష్యం చేయకూడదని, విద్యార్థులు చదువుకునే వయసు నుండే జాగ్రత్తగా ప్రణాళికను చేసుకోవాలని, చెడు అలవాట్లకు బానిసవ్వ వద్దని, ఏ చిన్న విషయం జరిగిన తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు కానీ తోటి ఫ్రెండ్స్ తో పంచుకోవాలని, అసలు ఎవరికీ భయపడకుండా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పుడు సమాజంలో జరుగుతున్న దురాచారాలను పిల్లలకి వివరించారు. చట్టాల గొప్పదనాలను న్యాయవ్యవస్థ గొప్పతనాన్ని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సెల్ ఆఫీసర్ శైలజ, పానల్ అడ్వకేట్ అతిపతి అరుణ్ కుమార్, హుజురాబాద్ ఉమెన్ రైట్స్ మెంబర్ పులుగు లతారెడ్డి, అడ్వకేట్ కల్కోటి కిషన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయుడు మోహన్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , సైదాపూర్ మండల లీగల్ అడ్వైజర్ చల్లూరి రాజు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్ ఐ ఏ ఎస్



**వేములవాడ, నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దేవాదాయ శాఖ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇ. శ్రీధర్ ఐఏఎస్ రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కమిషనర్ గారికి వేద ఉచ్చారణ తో స్వస్తి పలికి ఆహ్వానించారు.ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట డీసీ ఎం.రామకృష్ణ రావు ఈ ఈ రాజేష్ అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఐఏఎస్ బుధవారం రాజన్న ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు సూచన చేశారు.

## వాణి నికేతన్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట నవంబర్: 19 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు.ఉత్తమంగా బోధించినవారికి బహుమతులు అందజేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీనివాస్.రాజు.సంతోష్.రాజు. తిరుపతి.రమేష్,సుమంగళి, రేఖ,శోభ,లావణ్య,మహాలక్ష్మి, సునంద,మౌనిక,కళ్యాణి,షమీమా,ఉష,స్వాతి,రేణుక,జలజ,శాంత,పద్మలతోపాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబానీ ఆదానీల కోసమే బీజేపీ హిందుత్వ సిద్ధాంతం




**-ఆ సిద్ధాంతం అసలైన హిందువులకు ఐదు పైసల మేలు చేయదు..**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం..**
**వేములవాడ, నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
మంగళవారం సిపిఐ ఎం రాజన్న సిరిసిల్ల జిల్లా మూడవ మహాసభల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ఆర్డిఓ ఆఫీస్ నుండి బివైనగర్ షాది ఖానా వరకు ఎర్రజెండాలు చేబూని డప్పు చప్పుళ్ళు బోనాలు బతుకమ్మలతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించారు ప్రదర్శన అగ్రభాగాన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ జిల్లా పార్టీ కార్యదర్శి మూషం రమేష్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొన్నారు ,ప్రదర్శన అనంతరం షాది ఖానాలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు10 పైసల మేలు చేయలేదన్నారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతరాన్ని మభ్యపెట్టి కోట్లు దండుకొని మోసగించిందన్నారు 2021 నాటికి రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం చేస్తామని నాడు ప్రకటించి రైతు మెడలో ఉరితాలు వేసే మూడు రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను మోసగించిందన్నారు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ ప్రజలను మభ్యపెడుతున్న బిజెపి దేశంలో మతోన్మాదం మనువాద ఎజెండాను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కోరుకుంటున్నారు రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది అన్నారు బిజెపి 10 ఏళ్ల పాలనలో దేశం జిడిపి బాగా దిగజారింది అన్నారు ప్రపంచ ఆకలి సూచిలో 111వ స్థానంలో నిలబడిందన్నారు మానవాభివృద్ధిలో 107వ స్థానంలో ఉంది అన్నారు బీజేపీ అనుసరిస్తున్న విధానాల వల్ల మనిపూర్ రాష్ట్రం నేటికీ మండుతూనే ఉందని మానవ మారణ హోమం జరుగుతుందని ప్రధానమంత్రి పెద్ద కర్కోట ఒక్కసారి కూడా తొంగి చూడలేదన్నారు చైనా అధ్యక్షుడు జింపిగ్తో చట్టపట్టాలు వేసుకుంటూ ఫోటోలు దిగుతున్న నరేంద్ర మోడీ చైనా వస్తువులు బహిష్కరించాలని పైకి నీతులు చెబుతున్నాడని విమర్శించారు ప్రపంచంలో కమ్యూనిస్టులకు సానుకూల పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు.కార్మికుల పోరాటం ద్వారా వారి పెండింగ్ బకాయిలు విడుదల చేసేలాగా ప్రభుత్వాన్ని కదిలించిందన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటం నిరవధికంగా సుమారు రెండు నెలల పాటు కొనసాగించి 950 మంది నిరుపేదలకు పట్టాలు రావడానికి సిపిఎం నడిపిన పోరాటాల ఆదర్శం అన్నారు జిల్లాలో పోడు భూముల పోరాటాన్ని సిపిఎం నిర్వహించిందని కోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారా వైపున మతోన్మాద శక్తులను మరొకవైపున నియంతృత్వ ప్రజాస్వామ్య శక్తులను ఓడించాలన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల కు కనీస వేతనం ఇవ్వటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారని కార్మిక చట్టాల అమలు అట్ల చిత్తశుద్ధి ప్రదర్శించాలన్నారు గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగ్లో ఉన్నాయ.

## ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారేనాయు



**-కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదల బతుకులు మారతాయని ఆశ..**
**-పోసపోయిన హుస్సేన్..**

**హుజూర్ నగర్ నవంబర్ 19 ( మన వార్త)**

హుజూర్ నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో నిర్మానుష్యం గా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలందరికీ పూర్తి చేసి ఇవ్వకపోవడం బాధాకరం .గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల బతుకులు మారతాయని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ప్రజలు ఆలోచిస్తున్నారు.సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభ ల సందర్భం గా ఈ నెల 29న బహిరంగ సభ, 30 డిసెంబర్ 1న ప్రతినిధుల మహాసభ జరగనుంది .బహిరంగ సభకు అధిక పాల్గొని విజయవంతం చేయగలరు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ప్రజలను అంటిపెట్టుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు డబల్ బెడ్రూం ఇల్లు కట్టివ్వాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని మహిళలకు 2500 ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలు లక్ష్మమ్మ. ఎంకమ్మ .సైదమ్మ .లక్ష్మమ్మ ప్రవీణ్ .ఎలక రాజు .కొండలు . రమేష్. కనకయ్య .చంద్రయ్య. మట్టయ్య. వెంకటయ్య. నాగయ్య. గోపి .మోహన్. గురవయ్య .రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**హుజూర్ నగర్ నవంబర్ 19 (మనవార్త)**

హుజూర నగర్ పట్టణంలో ఇందిరా భవన్లో భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళ బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో ప్రముఖ పాత్రురాలు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆ మహనీయురాలికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పదవిని చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మరియు సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా వంగవీటి రామారావు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది ఆ తర్వాత హుజూర్ నగర్ శాలరీ ఉండదు మనకి ఎడిటర్ గా తీసుకుంటారు లో ఉన్నటువంటి గ్రంథాలయం ను వంగవీటి రామారావు సమీక్షించి జరుగుతున్న పనులు జరగవలసిన పనుల గురించి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ని అడిగి తెలుసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది .

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 19( మన వార్త):**

భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. భారత ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి ,పాతకాల అనిల్,పంజాల అజయ్,సలీం, ముద్దమల్ల రవి, మరియు మహిళా కార్యకర్తలు తోట స్వప్న, పిడుగు భాగ్య ,గొడుగు మానస, పాత లావణ్య, కార్యకర్తలు పాతకాల రమేష్, కమలాకర్, సుధాకర్, సాయికిరణ్, సతీష్, పోతుల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యకాలు కాల్చవద్దు...



**శంకరపట్నం:నవంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వర్షాకాలంలో వేసిన వరి పంటను కోసిన రైతులు వరి కొయ్యకాలును కాల్చవద్దని మానకొండూరు ఏడిఏ శ్రీధర్ అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో మంగళవారం రైతులకు వరి కొయ్యకాలుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఎకరానికి 50 కిలోల సూపర్ సల్ఫర్ పాస్ఫరస్ మరియు 15 కిలోల యూరియా వరి కొయ్యల అవశేషాలపై చల్లి నీరు పెట్టడం వల్ల డీకంపోస్ అవుతాయని,మరియు అవశేషాలను రోటవేటర్ తో మట్టిలో కలియదున్నడం వల్ల 20 రోజుల్లో కొయ్యలు, అవశేషాలు అన్ని పూర్తిగా కుళ్ళిపోయి పోషకాలు విడుదల అవుతాయని సూచించారు.వరి కొయ్యకాలు కాల్చివేస్తే నేల జీవన సారవంతం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,ఏఈఓలు,రైతులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీలో కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనమనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 19 ( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు 25వ వార్డ్ లో కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసినారు. 30 లక్షలతో కమ్యూనిటీ హాల్ ను అతి తొందరగా కట్టి వినియోగంలోకి తీసుకు రావాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ని కోరినారు. స్థానిక కౌన్సిలర్ సాహెరా బేగం మాట్లాడుతూ ఎప్పటి నుండో పెద్దలు బస్తీ కోసం ఆపిన స్థలం లో కమ్యూనిటీ హాల్ శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదములు తెలిపినారు.మాజి కౌన్సిలర్ మొహ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ పేదల పక్ష పాతి, అసంగటిత కార్మికుల నాయకులు మన ఎమ్మెల్యే అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం ప్రకారం 45 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీ లో అంచెలంచె లుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా ఏదిగారన్నరు. 100 సంవత్సరాల సిపిఐ పార్టీ లో కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో మేము సిపిఐలో చేరినందుకు గర్వపడుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఛైర్పర్సన్ సీతా లక్ష్మి, ఎమ్మార్వో ఎలక్ట్రికల్ ఏడిమున్సిపల్ డిఇ, స్థానిక బస్తీ పెద్దలు అబ్దుల్ రెహమాన్, రోహిణి నాథ్, బండారి రాములు, కటుకూరి ఆనంద్, దామెర కుమార్, రాయాలింగు, ఎస్ డి అఫ్జల్ ఎస్ డి ఉస్మాన్, ఎండి మౌలానా, నదీమ్, సలీం, తేజ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ రాష్ట నాయకులు వనమా రాఘవ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 19 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పెద్ద కుమారుడు వనమా రాఘవేంద్రరావు జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఈరోజు పాలవంచలోని దమ్మపేట సెంటర్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు నాయకత్వంలో కేకులు కట్ చేసి వనమా రాఘవన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వారు వారి కుటుంబం భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ ఆ దేవుని ప్రార్థించినారు ఈ కార్యక్రమంలో కనగాల బాలకృష్ణ కాల్వ ప్రకాష్ శీలం సమ్మయ్య గౌడ్ దాసరి నాగేశ్వరరావు పరుచూరి గోపాలకృష్ణ చందు నాయక్ ఆర్కే నామా నవీన్ ముండ్లపూడి రాజేంద్ర కుమార్ మహేష్ బాబు నేను నాయుడు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఘనంగా ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు



**గజ్వేల్ నవంబర్ 19,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఇంద్ర గాంధీ విగ్రహానికి మరియు గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా లో గల ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటి కపడా మఖాన్ నినాదంతో ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఎదగడం కోసం ఎన్నో ప్రణాళికలు రూపొందించి భారతదేశ స్థితిగతులను మార్చిన ఉక్కుమనిషి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇందిరమ్మ పాలనలో ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణం దళితులకు భూ పంపిణీ వ్యవసాయానికి కావలసిన బోరు బావుల నిర్మాణం పథకాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మార్చిన ఘనత స్వర్గీయ మాజీ ఇందిరాగాంధీ దేనని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కొని యాడారారు ప్రైవేటీకంలో ఉన్న బ్యాంకులను జాతీయం చేసి 20 సూత్రాల పథకాలను ప్రవేశపెట్టి భారత దేశ ఆర్థిక వ్యవస్థను రూపురేఖలు మార్చిన ఘనత ఇంద్ర గాంధీ అన్నారు ఇందిరా గాంధీ చూపిన బాటలో రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ కీర్తిని పెంపొందించారన్నారు దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా ఉండి సహకారం అందిస్తున్నారని నర్సారెడ్డి అన్నారు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి రైతులకు ఉచిత విద్యుత్తు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు ప్రస్తుతం వారి బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రజా పాలన కొనసాగిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని నర్సారెడ్డి కోరారు అనంతరం ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ , కోత్తపల్లి ఎల్లగౌడ్, రామచంద్ర రెడ్డి , మంద నర్సింలు, కొత్తపల్లి బాల్ గౌడ్, బోయిని రామచంద్రం,గజ్వేల్ నరేందర్ రెడ్డి,ఆకుల ప్రభాకర్, ,ఆర్మూల రామచంద్రం ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన విజయవంతం చేయాలి..



**-పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రిలిశ్రీకారం..**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..**
**-సీఎం సభ విజయవంతం పై నాయకులతో సమావేశం..**

**కరీంనగర్, నవంబర్ 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20వ తేదీ బుధవారం వేములవాడలో ర పర్యటించనున్నారని, ఈ పర్యటనను ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు వేములవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడంపై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు ప్రారంభించే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారి ఉమ్మడి జిల్లాలోని వేములవాడలో మొట్టమొదటిసారిగా పర్యటిస్తున్నారని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంఖుస్థాపనలు చేస్తారని తెలిపారు. దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. 2023-24 బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. తాజాగా వేములవాడ ఆలయాభివృద్ధి కోసం 130 కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఏటా 100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీ శారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణకు శంఖుస్థాపన చేస్తారని, రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధి సమాంతరంగా ఉంటుందన్నారు. నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరిక అయిన యారన్ డిపో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, దీనికి సోమవారం 50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నెంబర్ 2గా ఉన్న యువరాజు కూడా యారన్ డిపో తేలేక పోయాడని, యారన్ డిపో ఏర్పాటు చేస్తే కొందరు బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ



**మహబూబ్ నగర్. నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి)**

జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం మరియు 1 టౌన్ పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సమయంలో, పోలీస్ స్టేషన్లోని రికార్డులు, కేసుల ప్రగతి, సిబ్బంది పనితీరు, ప్రజలతో సంబంధాలు, శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. అదనంగా, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి విషయాలపై కూడా దృష్టి పెట్టారు.ఈ తనిఖీ ద్వారా, పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా సూచనలు చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ కార్యాలయం నందు సాయుధ దళాల కార్యాలయం రికార్డ్స్, స్పెషల్ బ్రాంచ్ రికార్డ్స్, రికార్డ్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల రికార్డ్స్ తనిఖీ నిర్వహించి తగిన సూచనలు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ కి సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మొలంగూర్ లో గ్రామసభ...



**శంకరపట్నం:నవంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ భాస్కర్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ భాస్కర్ సూచించారు.పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, కారోబార్ దాసరి మొగిలి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, గ్రామస్తులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రంలో వృద్ధులకు నూతన వస్త్రములు



**గంభీరావుపేట్ నవంబర్ 19 మన వార్త ప్రతినిధి**
కేంద్రంలో ని మా అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాలకు చెందినభగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, నూతన వస్త్రములతో పాటు భోజనం స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యుడు కే సత్యనారాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డితో పాటు సత్య సాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# వెలమ సంక్షేమండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



**వేములవాడ, నవంబర్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వెలమ సంక్షేమండలి ఆధ్వర్యములో పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్, లో నిర్వహించబడును,నవంబర్ 24 ,2024, ఆదివారం,ఉదయం10 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల,వరకు యశోద హాస్పిటల్ డాక్టర్స్ బృందంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును,ఈ ఉచిత వైద్య శిబిరంలో వెలమ బంధువులను పాల్గొనవలసినదిగా కోరుచున్నాము,అధ్యక్షులు చిక్కాల రామారావు మరియు కార్యవర్గం వెలమ సంక్షేమండలి సభ్యులు.

# బోడుప్పల్ లో నేడు విద్యుత్ అంతరాయం



**మేడిపల్లి ,నవంబర్ 19 మన వార్త**
బోడుప్పల్, చెట్ల కొమ్మలు కత్తిరించడం, ఇతర నిర్వహణ విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 20వ తారీఖు బుధవారం రోజున పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. బోడుప్పల్ సబ్ స్టేషన్ లోని నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, న్యూ హేమా నగర్, హేమా నగర్, సూర్య హిల్స్, ఉదయ నగర్, నవోదయ కాలనీ, కుమ్మరి కుంట, న్యూ రాంనగర్, మెక్ డోవెల్ కాలనీ, పద్మావతి కాలనీ, వెస్ట్ బాలాజీ హిల్స్ లలో ఉదయం 11.00 గంటల నుండి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# జిల్లాస్థాయి బీచ్ వాలీబాల్ క్రీడలు ప్రారంభం




**శంకరపట్నం:నవంబర్ 19 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బీచ్ వాలి బాల్ క్రీడా పోటీలను ఎంఈఓ లక్ష్మీనారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో జనార్ధన్ రావు హాజరయ్యారు.బీచ్ వాలీబాల్ పోటీలలో 14-17 ఏళ్ళ బాల బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు.క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు డీఈవో జనార్ధన్ రావు బహుమతులు ప్రధానం చేశారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయులు కొమురోజు కృష్ణ,కరీంనగర్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి,శ్రీనివాస్,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రెసిడెంట్ డి అనూప్ రెడ్డి,కేశవపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్,సంపత్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ నవంబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ గుండన్న పల్లిలో నిర్మాణంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, కార్యదర్శి నాయిని యాదగిరి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ గుండన్నపల్లి గ్రామస్తుల ఇలవేల్పు నల్ల పోచమ్మ దేవాలయం నిర్మాణానికి కొంతమంది అడ్డంకులు సృష్టిస్తున్నారని, నల్ల పోచమ్మ దేవాలయం యధా స్థానంలో నిర్మించడానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గుడి నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రవీణ్ గుప్తా, కొల్లూరి ఫణి ధర్, మాదగారి నరేష్, కుమార్, రంగయ్య, సాయిలు, కనకయ్య, పెద్ద ఎత్తున గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశ ప్రజలకోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ



**నవంబర్ 19 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీలో ఉన్న ఇంద్ర గాంధీ విగ్రహం దగ్గర కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహిం చడం జరిగినది. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న , ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి ఘన నివాళి అర్పిస్తూ దేశాన్ని నడిపించిన చరిష్మా గల రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులుఉక్కు మహిళా భారత తొలి మహిళా.1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ .ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురాలు.1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారు.భారతీయుల మహిళకి రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ ,నాటికి , నేటికి దశ ,దిశ చూయించిన గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ నేడు లేని లోటు తీర్చలేనిది అన్నారు ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువబడే ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల,నాయకుల ప్రజల హృదయాల్లో ఎప్పటికి చిరస్మరణీయులు ఉంటారని అన్నారు.జయంతి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ నవంబర్ 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మెదక్ జిల్లా నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించడం జిల్లా పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి చెందింది, అభివృద్ధికి పునాదులు వేసిన ఇందిరాగాంధీని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఎప్పుడు మరువబోదని అన్నారు. ఆమె కృషి వల్లనే నేడు అనేకమంది ఉపాధి పొందుతున్నారని పారిశ్రామిక అభివృద్ధిలో దేశం ఆర్థికంగా ముందు వరుసలో ఉంది అంటే అది ఇందిరాగాంధీ ఘనత అని కొనియాడారు.రాబోయే స్థానిక ఎన్నికలలో గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కువ స్థానాలను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోహన్న గారి రాజు, ములుగు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మొహమ్మద్ ఇక్బాల్, గోపాల్ రావు, కొమ్ము విజయ్ కుమార్, ఉప్పల ప్రవీణ్, కప్పర భాను ప్రకాష్ రావు, నాయిని తిరుపతి, శ్రవణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఫారుక్ జానీ, కాంగ్రెస్ జిల్లా అభ్యర్థి అనిల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జానీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఫని దర్ చౌదరి, కన్నా యాదవ్ రాజిరెడ్డిపల్లి రాజు, ఆలీ భాష, సల్మాన్, నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి..**

**శాయంపేట నవంబర్ 19 ( మన వార్త ):** ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు.శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సర అవుతున్నప్పటికీ ప్రభుత్వ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల దాటవేస్తుందని, రైతు రుణమాఫీ, రైతుబంధు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని, హామీలే కాదు ఆచరణ లో నెరవేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలని కోరారు. హామీల అమలులో కాలయాపన చేయొద్దని ప్రభుత్వ హామీల అమలు పై సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సిపిఎం శాఖ కార్యదర్శిగా చిలకల కొమరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) శాయంపేట (ప్రగతి సింగారం) శాఖ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ చిలకల కొమరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తెలిపారు. గత 40 ఏళ్ల నుంచి సిపిఎం పార్టీలో పనిచేస్తూ ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, పార్టీలో నీతి నిజాయితీకి కట్టుబడుతూ, పార్టీ సిద్ధాంతానికి లోబడి పని చేస్తున్న కొమురయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు. కమిటీ సభ్యులుగా మాదాసు తిరుపతి, బల్ల రవి, కొమురయ్య, ఎల్లయ్యను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజయ్య, సమ్మయ్య, వెంకటయ్య, మల్లయ్య ,లు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి నిదర్శనం ఇందిరాగాంధీ



**– ఇందిరా జయంతి సందర్భంగా ఘన నివాళులు**
**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

శాయంపేట నవంబర్ 19 (మన వార్త) సాధారణ మహిళ అసాధారణ శక్తిగా ఎదుగుటకు ఇందిరాగాంధీ ప్రస్థానమే నిదర్శనమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఓ మహిళగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, పేదల నిర్మూలనకు మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా అనే విధంగా విశ్వఖ్యాతిని గడించారని అభిప్రాయపడ్డారు.నేటి తరంలో సుపరిపాలన అంటే ఇందిరమ్మ రాజ్యం అనే నినాదం చొచ్చుకుపోయిందని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం విడిచారని గుర్తు చేసుకున్నారు. ఇందిరా ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, బాసని శాంత, మారపల్లి కట్టయ్య, బాసరి మార్కండేయ, మరపల్లి రాజేందర్, వరదరాజు, ముస్కుల నరేష్ రెడ్డి, శంకరాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**శంకరపట్నం:నవంబర్ 19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో అనే నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,యువజన కాంగ్రెస్ నాయకులు ఎండీ షారుఖ్,అమీర్, సీనియర్ నాయకులు కల్లేపెల్లి రాజయ్య,కీసరి సంపత్, అడితం కుమార్,జనగాం రాజయ్య,రాజ్ కుమార్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టు....



**శాయంపేట నవంబర్ 19 (మన వార్త)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమూల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు కొమ్ముల శివను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

# బిజేపి సభ్యతంను త్వరగా పూర్తిచేయాలి



**శాయంపేట నవంబర్ 19 (మన వార్త)** శాయంపేట మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గడ్డం రవేష్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల రిటర్న్ అధికారి నంద కుమార్ యాదవ్ హాజరై అనంతర ఆయన మాట్లాడుతూ మీకు ఇచ్చిన సభ్యత టార్గెట్ ను త్వరగా పూర్తిచేసి బూత్ కమిటీలను వేయాలని ప్రతి బూత్ కు 100 సభ్యత్వాలు కచ్చితంగా చేయాలని క్రియాశీల సభ్యత్వం కోసం వ్యక్తిగతంగా 100 సభ్యతలు చేయాలని ఆయన అన్నారు. క్రియాశీల సభ్యత్వం చేసిన వారికి రాష్ట్ర జిల్లా మండల కమిటీలో తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మేకల సుమన్, కోమటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సంస్థగత నిర్మాణంతో బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తాము




**శంకరపట్నం: నవంబర్ 19(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** గ్రామ గ్రామాన సంస్టగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల ఆడ్ హక్ కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు. మండల కన్వీనర్ గా ముత్తారం గ్రామానికి చెందిన బండి శంకర్ యాదవ్ ను, కో కన్వీనర్లుగా కేశవపట్నానికి చెందిన గుర్రం శ్రీనివాస్ గౌడ్, తాడికల్ కు చెందిన ఉషకోయిల మహేష్, కొత్తగట్టు కు చెందిన శ్రీకాంత్ యాదవ్, అముదాలపల్లికి చెందిన బదుగు అనిల్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52% పైగా ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తున్న కేంద్రం

**–సిపిఐ (ఎం) రెండో మహాసభను విజయవంతం చేయండి**



**హసన్ పర్తి నవంబర్ 19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు వాసుదేవ రెడ్డి అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎస్ పిఆర్ ఫంక్షన్ లో సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశము సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్క నెరవేర్చలేదని, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఊసే లేదని ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తానని చెప్పి, ఇప్పటి వరకు జాడే లేదు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నిటిని ప్రైవేటు పరం చేస్తున్నారని, శ్రీరాముడు పేరు చెప్పి మతోమాదాన్ని రెచ్చగొడుతున్నారు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి సభ్యులు గాధ ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోనికి రాకముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు అని ఆయన అన్నారు. వితంతువులకు నాలుగేళ్ల పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదని, గృహ మహిళలకు రూ. 2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదు ఆయన అన్నారు. రైతులకు మద్దతు ధర ఇస్తానని ఇవ్వడం లేదు అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉన్న కూలీకి 12 వేల రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదు అని ఆయన అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు సగమే చేశారని ఆయన అన్నారు. మిగతా రుణ మాఫీ కూడా చేయాలని సిపిఐ (ఎం) పార్టీ గా డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సుచందర్, గబ్బర్, సతీష్, జూకంటి పద్మ, వేలు సుమన్, వేలు రజిత, పిండాల రవి, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశద్రోహులం కాదు..దళితులం..



**–కేసులు ఎత్తివేసి దళిత బంధు వెంటనే ఇవ్వాలి...**

**–బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్...**

**హుజూరాబాద్,నవంబర్19(మన వార్త):** దళిత బంధు కోసం పోరాడే మేమంతా దేశద్రోహులం కాదని, దళితులమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, కరీంనగర్ పర్యటనలో భాగంగా ముందస్తుగా అదుపులోకి తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. నియోజకవర్గంలో సుమారు 5000 మంది దళితులకు రెండో విడత దళిత బంధు రాలేదని, వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసి ప్రభుత్వం రెండో విడత ఆపివేశారని అన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బందు కోసం పోరాడితే తామేమి దేశద్రోహం కాదని, తమకు రెండో విడత దళిత బంధు అందిస్తే ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తామని ఆయన ప్రశ్నించారు. దళిత బందు కోసం శాంతియుతంగా ధర్నా చేస్తే తమపై కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దళితులందరికీ దళిత బంధు అందిస్తే రోడ్లు ఎక్కాల్సిన అవసరం తమకు లేదని అన్నారు. తమపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల వివక్ష చూపకుండా వెంటనే దళిత బంధు అందరికీ అందించాలని కోరారు.

# ఇందిరాగాంధీ ఆశయాలను సాధిస్తాం



**–మున్సి పాల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం**

**లక్షెట్టిపేట( మన వార్త రిపోర్టర్ మధు చారి)** భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇంద్రగాంధీ అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం కొనియాడారు. మంగళవారం ఇందిరా గాంధీ 107వ జయంతిని పురస్కరించుకొని లక్షేటిపేట మున్సిపాలిటీలోని విశ్రాంతి భవన ఆవరణలో లక్షేటిపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని, ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందని, గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అని, దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, నలిమేల రాజు, గుండ శ్రీనివాస్, గుత్తికొండ శ్రీదర్, చిన్న రమేష్, బొప్పు సుమన్, మడిపెల్లి స్వామి, బొప్పు సతీష్, మల్లికార్జున్, హాజి, దుమ్మని సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఇందిరమ్మ



**– రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్...**

**మహబూబ్ నగర్. నవంబర్ 19. (మన వార్త ప్రతినిధి) :** భారతదేశ అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్ టవర్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కొత్వాల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రదుదేశారని,, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం పాటు పడ్డారని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారికి సమ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో సమగ్ర సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ. వెంకటేష్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, గులాం జహీర్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల తో చేతికొచ్చిన రాష్ట్రంలో సంక్షేమ పాలన

**–బిజెపి బీఆర్ఎస్ మైత్రి అభివృద్ధికి అడ్డు..**

**–రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్...**




**మహబూబ్ నగర్. నవంబర్ 19. (మన వార్త ప్రతినిధి) :** మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ 10 ఏళ్ల పాలన ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి అప్పులతో కూడిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంక్షేమ పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గడియారం చౌరస్తా పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడుపు విడిపోయిన తర్వాత మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ఆరోపించారు. 7 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని మాకు అప్పజెప్పితే ప్రతి నెల 7 లక్షల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. తెలంగాణ లో నెరవేరని ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చేందుకు సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ, మూలనపడ్డ ఐటిఐ లను సాంకేతిక టెక్నాలజీని అనుసంధానం చేస్తూ ఉపాధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. యువతలో వారి లక్ష్యాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు యూనివర్సిటీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. ఇందిరమ్మ పాలనే స్ఫూర్తిగా మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ పథకం ఈ ఐదు సంవత్సరాలలో ప్రతి మహిళకు రుణాలు ఇచ్చి కోటీశ్వరుని చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలే కానీ బిజెపి టీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై అభివృద్ధికి అడుగడుగున అడ్డుపడుతున్నారని వారు ఆరోపించారు. ఏ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి అనేక కొత్త పరిశ్రమలను తీసుకురావాలని ఉద్దేశంతో లగాచర్లలో ఫార్మా కంపెనీల భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అనుమతితో తీసుకుంటుంటే ఒక కుట్రతో కలెక్టర్ పై దాడికి ప్రణాళిక రూపొందించారని వారు అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు చేసిన సంక్షేమ పాలన ఆగదు అని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ , మీడియా బెనహర్, సత్తుర్ చంద్రశేఖర్ గౌడ్, గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సంఘ భవనానికి స్థలం కేటాయించాలి



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**

మాలల కోసం కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలని మాల మహానాడు మండల అధ్యక్షులు గరిసే రవీందర్ కోరారు. పట్టణంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మాల సంఘం భవనంకు స్థలం కేటాయించాలని తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా మాల కులస్తులతో కలిసి అయన మాట్లాడుతూ.. మాల సంఘంలో 351కుటుంబాలు కలిగి ఉన్నాయని, ఇప్పటివరకు కూడా కుల భవనం లేక శుభకార్యాలకు, పంచాయతీలు చేసుకోవడానికి భవనానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గత నాయకులకు ఎన్నోసార్లు విన్నవించుకోవడం జరిగిందని అయినా ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మహాలక్ష్మి వాడలో గల మిషన్ భగీరథ పక్కన ఉన్న గవర్నమెంట్ స్థలంలో మాకు 3, గుంటలు స్థలం కేటాయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పెండెం రాజు, గరిసె రవీందర్, మినుముల శాంతి కుమార్, వేణు, నరసయ్య, పెద్ద లింగయ్య, శంకర్, రఘు, ముకుంది, బాపు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..



**ఇల్లంతకుంట,నవంబర్19( మన వార్త):**

భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టి శ్రేణులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరా గాంధీ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారని అమేసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిధిలోని సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ



**ఇల్లంతకుంట నవంబర్: 19 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహవిష్కరణ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డాక్టర్ కవ్వంపల్లి అనురాధ. హాజరయ్యారు,ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసి పూలమాల వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు. దేశానికి ఎనలేని సేవలు చేసి,దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందనీ. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రధాన మంత్రి గా ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో అనే నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అని నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 19( మన వార్త):**

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న అధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మసీదులోని ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ దేశంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని నిరుపేద వర్గాలలో ఆత్మవిశ్వాసం నింపే విధంగా పలు చేపట్టిన గొప్ప వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..





**హుజురాబాద్, నవంబర్19( మన వార్త):**

హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని, దివంగత నేత ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకుని,దేశ ప్రధానిగా అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి,పేదల కోసం పోరాడిన వ్యక్తిగా ఆమె చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే

**-కెపి. వివేకానంద్ వినతి పత్రం...**



**కుత్బుల్లాపూర్,నవంబర్,19,(మన వార్త)**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ -2, కైసర్ నగర్ వాసులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి కాలనీలో నెలకొని ఉన్న మంజీరా నీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల మంచి నీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజీరా నీటి పైప్ లైన్ ను వేయించగా ఎన్నికల కోడ్ తో మంజీరా నీటి మెయిన్ లైన్ కు కాలనీ కి వచ్చే కనెక్షన్ ను కలపకపోవడంతో మంజీరా నీటి సరఫరా లేక నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఫోన్ ద్వారా జలమండలి అధికారులతో మాట్లాడుతూ కాలనీలలో లక్షల రూపాయలను వెచ్చించి చేపట్టిన మంజీరా నీటి పైప్లైన్ ను వెంటనే మెయిన్ లైన్ కు కలిపి ప్రజలు ఎదుర్కొంటున్న మంజీరా నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అజయ్ గుప్తా, సీనియర్ నాయకులు సాయిబాబా, రసూల్ బాయ్, సురేష్, ఉషన్ బీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెట్ బషీరాబాద్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల సమావేశం



**కుత్బుల్లాపూర్,నవంబర్,19,(మన వార్త)**

ఈ సమావేశంలో రానున్న డిసెంబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గండి మైసమ్మ లోని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన బి. ఆర్. ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వారు జిలా పార్టీ కార్యాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు-సభ్యులు, యువజన విభాగం నాయకులు-సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద,ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మారెడ్డి మరియు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భాస్కర్ రెడ్డి కుమారస్వామి..




**జమ్మికుంట, నవంబర్ 19( మన వార్త):**

టిఆర్టిఎఫ్ జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి ఎన్నికయ్యారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోనె కుమారస్వామి ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కన్వీనర్ సుంకిశేల ప్రభాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు లు మాట్లాడుతూ, 317 జీ ఓ కమిటీ నివేదిక బహిర్గత పరిచి, బాధిత ఉపాధ్యాయులకు బదిలీ చేసి న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ వర్తింపు ఉత్తర్వులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి నియామక ఉత్తర్వులు ఇచ్చిన తేదీని ప్రామాణికంగా చేసుకొని 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళలు ఎదుగుదలకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**-డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క...**



**హనుమకొండ నవంబర్ 19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:మా ప్రభుత్వం చేసినవి ఒక సారి చూస్తే విమర్శలు చేసేవారు కళ్ళు తిరిగి కింద పడిపోతారు వరంగల్ అంటేనే భావ స్వేచ్ఛ మహిళా సంఘాలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం దేశ చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయంమహిళలు ఆర్థికంగా బాగుపడితేనే ఈ రాష్ట్రం ఎదుగుతుంది. అందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన మహిళా సాధికారత భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మీది.. మీరు కోరుకున్న ప్రభుత్వం మీరు కోరుకున్న అన్నిటిని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని అందుకే విజయవంతంగా ఏడాది పాలన పూర్తిచేసుకుని ధైర్యంగా సభ పెట్టామని తెలిపారు. మా ప్రభుత్వం ఏం చేసిందని ఒకాయన అడుగుతున్నారు మా ప్రభుత్వం ఏడాది కాలంలో ఇచ్చినవి ఒకసారి చూస్తే కళ్ళు తిరిగి కిందపడిపోతారని భట్టి విక్రమార్క అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అని చెప్పిన మీరు పదేళ్ల కాలంలో ఒకటి పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. వరంగల్ అంటేనే భావ స్వేచ్ఛ అనేక భావజాలాలకు ఈ పట్టణం నిలయమని పేర్కొన్నారు. అన్ని భావజాలాలను స్వేచ్ఛగా మాట్లాడుకునే వాతావరణాన్ని మా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. భావ స్వేచ్ఛ ను పునికిపుచ్చుకొని కాళోజీ దీవెనలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా సంఘాల తో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నిర్ణయించి ముందుగా వారి నుంచి వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఈ నిర్ణయం దేశ చరిత్రలో చరిత్రాత్మకం ..భవిష్యత్తు లోనూ ఈ సాహసం ఎవరూ చేయలేరని అన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**ఇల్లంతకుంట నవంబర్: 19 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామ శివారు లో బిక్కవాగు లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పక్క సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడికి వెళ్లి ట్రాక్టర్ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకతో ఉన్నటువంటి అట్టి ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. పట్టుబడిన నిందితుని వివరాలు గాలిపెల్లి గ్రామానికి చెందిన బద్దం రమేష్. రిమాండ్ కి పంపించామని ఎస్. ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## జీవో నెంబర్ 16 పై హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం



**హనుమకొండ నవంబర్ 19(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:మంగళవారం హైకోర్టు ధర్మాసనం జీవో నెంబర్ 16పై హై కోర్ట్ ఇచ్చిన తీర్పుపట్ల 40 పేజీల సుదీర్ఘ తీర్పు పట్ల ఎస్సి ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ .రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ హర్షం వ్యక్తం చేసారు. గత ఏడాది మే నెలలో రెగ్యులర్ అయినా కాంట్రాక్ట్ అధ్యాపకులను జీవో నెంబర్ 16 ను మినహా ఇస్తూ వారిని క్రమబద్ధీకరణ చట్టబద్ధమే అని చెప్పినా ధర్మాసనం తీర్పుకు కృతజ్ఞతలు తెలియజేసారు .అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆర్థిక శాఖా మంత్రి, డ్యూప్యూటి సీఎం లకు , కృతజ్ఞతలు తెలియజేశారు.